క్లుప్తంగా

సీఎం సభను విజయవంతం చేసిన అందరికీ కృతజ్ఞతలు

మార్కాపురం టౌన్: మార్కాపురంలో ఈబీసీ నేస్తం–2 ప్రారంభానికి వచ్చిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బహిరంగ సభకు హాజరై విజయవంతం చేసిన నియోజకవర్గంలోని ఎంపీపీలు, జెడ్పీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, స్టేట్ డైరెక్టర్లు, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, పార్టీ మండల, గ్రామ, వార్డు కమిటీ ప్రతినిధులు, వలంటీర్లు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులకు ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. సభలో పాల్గొని సీఎం వైఎస్ జగన్‌పై ఉన్న అభిమానాన్ని తెలియజేసిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. అధికారుల సహకారాన్ని మరిచిపోలేమని ఎమ్మెల్యే కేపీ పేర్కొన్నారు.

పొదిలి బార్ అసోసియేషన్ ఎన్నిక


రమణ కిషోర్


షబ్బీర్

పొదిలి: స్థానిక జూనియర్ సివిల్ జడ్జి కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎంవీ రమణ కిషోర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అసోసియేషన్ హాల్లో బుధవారం ఎన్నికలు నిర్వహించారు. కార్యదర్శిగా షేక్ షబ్బీర్, ఉపాధ్యక్షుడిగా మాతంగి రాంబాబు, సంయుక్త కార్యదర్శిగా గాలిముట్టి పెద్దయ్య, మహిళా ప్రతినిధిగా గాదె సుజాత, కోశాధికారిగా టి.రామమోహనరావు, లైబ్రేరియన్‌గా పీవీఎస్ రాఘవరావు, స్పోర్ట్స్, కల్చరల్ కార్యదర్శిగా ముల్లా నాయబ్‌రసూల్, నూతన బార్ సభ్యులుగా సీహెచ్ ప్రవీణ్‌కుమార్ ఎన్నికయ్యారు. సమావేశంలో సీనియర్ న్యాయవాదులు ఉడుముల లక్ష్మీరెడ్డి, శ్రీపతి శ్రీనివాసరావు పాల్గొనగా, ఎన్నికల అధికారిగా జి.సుబ్బారావు వ్యవహరించారు.

భూసార పరీక్షలతో బహుళ ప్రయోజనాలు


మట్టి పరీక్షను పరిశీలిస్తున్న ఏడీఏ

తాళ్లూరు: భూసార పరీక్షలతో రైతులకు బహుళ ప్రయోజనాలు ఉన్నాయని దర్శి ఏడీఏ నిర్మలకుమారి అన్నారు. తాళ్లూరులో బుధవారం వీఏఏలు, రైతులకు మట్టి పరీక్షపై శిక్షణ ఇచ్చారు. నిర్మలకుమారి మాట్లాడుతూ భూసార పరీక్షలతో నత్రజని, భాస్వరం, పోటాష్, సూక్ష్మ పోషకాలు ఎరువుల మోతాదును తెలుసుకోవచ్చన్నారు. వ్యవసాయాధికారి ప్రసాదరావు, ఏఈఓలు నాగరాజు, రాజ సుందరి, ప్రకృతి ఇన్‌చార్జి నరసింహులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రసన్నాంజనేయ స్వామి తిరునాళ్ల


మొక్కులు తీర్చుకుంటున్న ఎంపీపీ దంపతులు

దొనకొండ: మండలంలోని పడమటి వెంకటాపురం, బ్రాహ్మణపల్లి గ్రామాల్లో వెలసిన శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి తిరునాళ్ల బుధవారం భక్తులు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. పూజారులు వేద మంత్రాలతో ప్రత్యేక పూజలు చేశారు. చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో వచ్చి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఎంపీపీ బొరిగొర్ల ఉషామురళి దంపతులు కుటుంబ సమేతంగా శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. గ్రామస్తులు భక్తులకు అన్నదానం చేశారు. రాత్రికి గ్రామస్తులు ఎలక్ట్రికల్ ప్రభ ఏర్పాటు చేశారు.

మోదీని గద్దె దింపండి

ఒంగోలు టౌన్: ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న మోదీ ప్రభుత్వాన్ని గద్దె దింపాలని, దేశాన్ని కాపాడాలని సీపీఐ, సీపీఎంలు సంయుక్తంగా చేపట్టిన దేశ వ్యాప్త ప్రచారభేరిని విజయవంతం చేయాలని సీపీఐ నగర కార్యదర్శి పీవీఆర్ చౌదరి కోరారు. ఆ కార్యక్రమానికి సంబంధించిన గోడ పత్రికను స్థానిక మల్లయ్య లింగం భవనంలో బుధవారం ఆయన ఆవిష్కరించారు. ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు అప్పనంగా అప్పజెబుతున్న మోదీకి ప్రజలు బుద్ధి చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. పోలవరం ప్రాజెక్టు, కడప ఉక్కు ఫ్యాక్టరీ, రాజధాని నిర్మాణానికి నిధులు కేటాయించకుండా రాష్ట్రానికి కేంద్రంలోని మోదీ ప్రభుత్వం తీరని ద్రోహం చేస్తోందని సీపీఎం నాయకుడు దామా శ్రీనివాసులు విమర్శించారు. విశాఖ ఉక్కు పరిశ్రమకు ముడి సరుకు కేటాయించడం చేతకాని కేంద్ర ప్రభుత్వానికి ఫ్యాక్టరీని అమ్మే హక్కు ఎక్కడిదని ప్రశ్నించారు. కార్యక్రమంలో ఎస్‌డీ సర్దార్, కొత్తకోట వెంకటేశ్వర్లు, కల్లూరి లక్ష్మయ్య, పాటిబండ్ల సిద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

దేశానికే ఆదర్శం సచివాలయ వ్యవస్థ

- ఎమ్మెల్యే అన్నా రాంబాబు


సచివాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అన్నా రాంబాబు

కొమరోలు: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశ పెట్టిన గ్రామ సచివాలయ వ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలిచిందని, ప్రజల సమస్యలు తీరుస్తోందని గిద్దలూరు నియోజకవర్గ శాసనసభ్యుడు అన్నా వెంకట రాంబాబు అన్నారు. మండలంలోని అల్లినగరం పంచాయతీలో బుధవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. తొలుత తిమ్మారెడ్డిపల్లె సమీపంలో వెలసిన మందలపాయ తిరుమలనాథస్వామి ఆలయంలో ఎమ్మెల్యే రాంబాబు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం అల్లినగరంలో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే రాంబాబును భారీ గజమాలతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయాన్ని ఎమ్మెల్యే అన్నా రాంబాబు పూజలు చేసి ప్రారంభించారు. అనంతరం గ్రామంలో తిరిగి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరిస్తూ వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీకి, జగన్‌మోహన్‌రెడ్డికి మద్దతుగా నిలిచి మరోసారి జగనన్న ప్రభుత్వాన్ని ఏర్పరిచే విధంగా చూడాలని పేర్కొన్నారు. వైఎస్సార్ సీపీ పాలనలో ప్రభుత్వ సంక్షేమ పథకాలతో ప్రతి ఒక్కరూ లబ్ధి పొందారన్నారు. కులమతాలు, రాజకీయ పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల వారికి ఆర్థిక భరోసా కల్పించినట్లు చెప్పారు. నవరత్నాల పథకాలతో ప్రతి గడపలో ప్రజలు ఆనందంగా ఉన్నారన్నారు. సచివాలయ వలంటీర్ల వ్యవస్థ ద్వారా ప్రభుత్వ పథకాలు ప్రజలకు మరింత చేరువ చేశారని, రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీకి అండగా నిలవాలని ఎమ్మెల్యే అన్నా రాంబాబు విజ్ఞప్తి చేశారు. జెడ్పీటీసీ సభ్యుడు సారె వెంకటనాయుడు, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ బోయిళ్ల జనార్దన్ రెడ్డి, మోహన్‌రెడ్డి, సర్పంచ్ బంగారు రత్నాలు, ఎంపీటీసీ వెంకట రమణ, విశ్వరూపం, వైఎస్సార్ సీపీ నాయకులు బాదం వేణుగోపాల్, అలెగ్జాండర్, గజ్జలకొండ సుబ్బయ్య, గోల్కొండ చాంద్‌బాషా, నాయబ్ రసూల్, అబ్దుల్ సుభాన్, వెంగయ్యచౌదరి పాల్గొన్నారు.

సరస్వతీదేవి విగ్రహం ఆవిష్కరణ


విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఆర్జేడీ సుబ్బారావు

పొదిలి: స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో బుధవారం గుంటూరు ఆర్‌జేడీ వీఎస్ సుబ్బారావు సరస్వతీదేవి విగ్రహాన్ని ఆవిష్కరించారు. 1976–78 బ్యాచ్‌ల పూర్వ విద్యార్థులు రిటైర్డ్ పీడీ దోర్నాల వరలక్ష్మి ఆధ్వర్యంలో ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో వసతుల ఏర్పాటుకు ముందుకు వస్తున్న దాతలకు ఆర్జేడీ అభినందనలు తెలిపారు. ముందుగా అలేఖ్య, దుర్గా ప్రసాద్, కురిచేటి శ్రీనివాసరావు దంపతులు హోమం నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం, మర్రిపూడి ఎంఈఓ ఈవీ రంగయ్య, ఎంఈఓ ఎం.శ్రీనివాసరెడ్డి, స్టాఫ్ ప్రెసిడెంట్ డి.చంద్రశేఖర్, గీతాంజలి కరస్పాండెంట్ కె.భాగ్యలక్ష్మి, ఉపాధ్యాయులు సీహెచ్ రామకృష్ణారావు, బి.మాణిక్య శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

ఫార్మర్ ప్రొడ్యూసర్ గ్రూప్స్ ఏర్పాటు చేయాలి


మాట్లాడుతున్న జేడీఏ శ్రీనివాసరావు

బేస్తవారిపేట: రైతులు సాగు చేసే పంటల ఆధారంగా ఫార్మర్ ప్రొడ్యూసర్ గ్రూప్స్ ఏర్పాటు చేయాలని జిల్లా వ్యవసాయశాఖ అధికారి శ్రీనివాసరావు అన్నారు. స్థానిక ఆర్‌బీకేలో వ్యవసాయశాఖ అధికారులతో డివిజనల్ స్థాయి సమీక్ష సమావేశం బుధవారం నిర్వహించారు. 2022–23 పంట నమోదుకు సంబంధించి రసీదులను డౌన్‌లోడ్ చేసి రైతులకు పంపిణీ చేయాలని సూచించారు. ఈ ఏడాది కేంద్ర ప్రభుత్వం చిరుధాన్యాల సంవత్సరంగా ప్రకటించిందని, ప్రతి ఆర్‌బీకే పరిధిలో చిరుధాన్యాల సాగును ప్రోత్సహించాలని ఆదేశించారు. పీఎం కిసాన్ ఈకేవైసీ పెండింగ్ ఉన్న వారి జాబితాలో అర్హులను గుర్తించి ఈకేవైసీ పూర్తి చేయించాలన్నారు. గిద్దలూరు ఏడీఏ డి.బాలాజీ నాయక్, ఏఓలు షేక్ మహబూబ్ బాషా, వై.విజయ భాస్కర్‌రెడ్డి, షేక్ రఫీక్, జక్కం మెర్సీ, ఏఈఓలు, రైతు భరోసా కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

923 మంది ఈబీసీ నేస్తానికి అర్హులు


సీఎం సమావేశానికి బయల్దేరిన మహిళలు

పుల్లలచెరువు: మండలంలోని వివిధ గ్రామాల్లో వైఎస్సార్ ఈబీసీ నేస్తానికి 923 మంది అర్హులుగా తేలారని ఏపీఎం వెంకటయ్య తెలిపారు. వైఎస్సార్ ఈబీసీ నేస్తానికి చెందిన నగదును డీబీటీ విధానం ద్వారా బుధవారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేసినట్లు పేర్కొన్నారు. మార్కాపురంలో జరిగిన ముఖ్యమంత్రి సమావేశానికి మండలంలోని పలు గ్రామాల నుంచి మహిళలు అధిక సంఖ్యలో తరలి వెళ్లినట్లు చెప్పారు.

కర్జూరం పంపిణీ

రాచర్ల: మండలంలోని అనుమలవీడు, రాచర్ల, గౌతవరం గ్రామాల్లోని మసీదుల్లో ఉపవాసం ఉంటున్న ప్రతి ఒక్కరికి గిద్దలూరు పట్టణానికి చెందిన బ్రహ్మానందరెడ్డి హాస్పిటల్ డాక్టర్ బ్రహ్మానందరెడ్డి ఆధ్వర్యంలో కార్జురం పంపిణీ చేశారు. కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు షేక్ పల్నాటి మహబూబ్ పీరా, పఠాన్ జాఫ్రుల్లాఖాన్, డాక్టర్ బ్రహ్మానందరెడ్డి హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

పంట నమోదు పత్రాల పంపిణీ


పంట నమోదు పత్రాలు అందిస్తున్న జేడీఏ

కంభం: రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు మెరుగైన సేవలందుతున్నాయని జిల్లా వ్యవసాయాధికారి శ్రీనివాస్ అన్నారు. స్థానిక కందులాపురం–1 రైతు భరోసా కేంద్రంలో బుధవారం జరిగిన పంట నమోదు పత్రాల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు వేసిన పంటలకు క్రమం తప్పకుండా ఈ–క్రాప్‌లో నమోదు చేసుకొని పంట నమోదు పత్రాలు పొంది ప్రభుత్వం అందించే సబ్సిడీ ఫలాలు, రాయితీలు తీసుకోవాలన్నారు. రైతు భరోసా కేంద్రాల్లో సిబ్బంది రైతులకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను నివృత్తి చేస్తుండాలన్నారు. అనంతరం కంభం–1 రైతు భరోసా కేంద్రం పరిధిలో మట్టి నమూనా శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసి వీఏఏలకు అవగాహన కల్పించారు. మార్కాపురం ఏడీఏ రమాదేవి, డీఆర్‌సీ ఏఓ శైలజ, సిబ్బంది పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్‌గా మురళి

రాచర్ల: వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్‌గా యేలం మురళీకృష్ణ నియమితులయ్యారు. ఇందుకు సహకరించిన ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబుకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మురళి మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు తన వంతు కృషి చేస్తానని చెప్పారు. మండలంలోని సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

వృత్తి నైపుణ్యాలు పెంచుకునేందుకు జేఎస్ఎస్ చేయూత


శిక్షణలో మాట్లాడుతున్న జేఎస్ఎస్ పీఓ శ్యామ్‌సునీల్

తాళ్లూరు: నైపుణ్యాభివృద్ధి, ఔత్సాహిక శిక్షణ సంస్థ, జన శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రాలు నిరుద్యోగ యువత, మహిళలకు ఉపయోగపడుతున్నాయని డీబీఆర్‌సీ జిల్లా కోఆర్డినేటర్ డి.కోటేశ్వరరావు అన్నారు. బొద్దికూరపాడులో బుధవారం జేఎస్ఎస్ ఆధ్వర్యంలో కుట్టు మిషన్‌లో నైపుణ్యంలో భాగంగా మూడు నెలల్లో డ్రెస్ తయారీపై శిక్షణ ప్రారంభించారు. జేఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ శ్యామ్ సునీల్ మాట్లాడుతూ నేటి ఆధునిక కాలంలో యువతీ యువకులు, గృహిణులకు టైలరింగ్‌లో నైపుణ్యంతో ఆర్థికంగా చేయూత సాధిస్తున్నారని చెప్పారు. సాంకేతి పరిజ్ఞానం అందించేందుకు జేఎస్ఎస్ చేస్తున్న కృషిని వివరించారు. వెల్ఫేర్ అసిస్టెంట్ ఫౌజియా, డీబీఆర్‌సీ తాళ్లూరు, ముండ్లమూరు మండలాల కో ఆర్డినేటర్లు నాగమణి, వెంకటరావు, బ్యాంకు మిత్ర విజయలక్ష్మి పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల తనిఖీ


తల్లులతో మాట్లాడుతున్న సీడీపీవో పద్మావతి

పుల్లలచెరువు: గిరిజనచెంచు గూడేలైన గారపెంట, చెన్నపాలెం అంగన్‌వాడీ కేంద్రాలను సీడీపీవో పద్మావతి బుధవారం తనిఖీ చేశారు. కేంద్రాల్లోని రికార్డుల తనిఖీతో పాటు పిల్లలకు ప్రీస్కూల్ యాక్టివిటీస్ సక్రమంగా జరుగుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. పిల్లలతో రాయించడం, చదివించడం చేయించారు. రక్తహీనత తగ్గించుకునేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు తల్లులకు వివరించారు. పిల్లల ఎత్తులు, బరువులు తప్పని సరిగా తీసుకోవాలని, పిల్లలు బరువు తక్కువగా ఉంటే బరువు పెరిగేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. కేంద్రాలను సక్రమంగా నిర్వహిస్తూ ప్రభుత్వం అందజేస్తున్న వివిధ రాయితీలను అర్హులకు తప్పని సరిగా అందజేయాలన్నారు. కేంద్రాల నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేశారు. సీడీపీవో వెంట సూపర్‌వైజర్ శివలక్ష్మి ఉన్నారు.

అర్హులకు సంక్షేమ ఫలాలు

కంభం: జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమంలో భాగంగా బుధవారం కంభం–3 సచివాలయం పరిధిలో వైఎస్సార్ సీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు పర్యటించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతుండంతో ప్రజలు సంతోషంగా ఉన్నారని జేసీఎస్ మండల కన్వీనర్ డిష్ మున్నా అన్నారు. సచివాలయం పరిధిలోని ప్రతి గడపకు వెళ్లి సంక్షేమ పథకాల కరపత్రాలు అందించి స్టిక్కర్లు అంటించారు. ఎంపీటీసీ రఫీ, మధు, రశీద్ పాల్గొన్నారు.

రాచర్ల: పార్టీలకు అతీతంగా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందుతున్నాయని గృహసారథుల మండల కన్వీనర్ బెల్లం నాగిరెడ్డి అన్నారు. మండలంలోని గుడిమెట్ట, జి.కొత్తపల్లి, అనుమలవీడు, పాలకవీడు, ఒబుల్‌రెడ్డిపల్లె గ్రామాల్లో బుధవారం జగనన్నే మా భవిష్యత్తు.. మా నమ్మకం నువ్వే జగన్.. అనే కార్యక్రమం బుధవారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి గ్రామ పంచాయతీల్లో సచివాలయాను ఏర్పాటు చేసి అనేక ప్రభుత్వరంగ సేవలు అందిస్తున్నారని వివరించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి నేరుగా ప్రజలకు చేరే విధంగా చర్యలు తీసుకున్నారన్నారు. పాలకవీడు సర్పంచ్ పల్నాటి లతీఫ్, వైఎస్సార్ సీపీ నాయకులు సూర పాండురంగారెడ్డి, పిచ్చిరెడ్డి, కామిరెడ్డి నారాయణరెడ్డి, గృహసారథులు, గ్రామ వలంటీర్లు పాల్గొన్నారు.

సీఐగా బాధ్యతలు చేపట్టిన పాపారావు

త్రిపురాంతకం: త్రిపురాంతకం సీఐగా బదిలీపై వచ్చిన పాపారావు బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఈయన గుంటూరు రేంజ్ కార్యాలయం నుంచి బదిలీపై వచ్చారు. త్రిపురాంతకంలో పనిచేస్తున్న సీఐ రాంబాబు గుంటూరు రేంజ్ కార్యాలయానికి బదిలీపై వెళ్లారు.

కదం తొక్కిన వైఎస్సార్ సీపీ శ్రేణులు

- సీఎం సభలో పాల్గొనేందుకు భారీగా తరలివెళ్లిన నాయకులు, కార్యకర్తలు, ఈబీసీ నేస్తం లబ్ధిదారులు


గనివానిపాడు నుంచి బస్సులో వెళ్తున్న ప్రజలు


పాతపాడు నుంచి పార్టీ కార్యకర్తలు

కొనకనమిట్ల: మార్కాపురంలో ఈబీసీ నేస్తం 2వ విడత కార్యక్రమం ప్రారంభోత్సవం సందర్భంగా నిర్వహించిన సభకు కొనకనమిట్ల మండలం నుంచి భారీగా పార్టీ శ్రేణులు, ఈబీసీ నేస్తం లబ్ధిదారులు తరలివెళ్లారు. రాష్ట్రం అభివృద్ధే లక్ష్యంగా పాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మద్దతు తెలిపేందుకు 60 ప్రత్యేక బస్సుల్లో కార్యకర్తలు బయలుదేరారు. వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులరెడ్డి పర్యవేక్షణలో ఎంపీపీ మోరబోయిన మురళీకృష్ణయాదవ్, జెడ్పీటీసీ అక్కి దాసరి ఏడుకొండలు, మండల పార్టీ కన్వీనర్ మోరా శంకర్ రెడ్డి, సొసైటీ చైర్మన్లు కామసాని వెంకటేశ్వరరెడ్డి, ఉడుముల కాశిరెడ్డి, మాజీ ఎంపీపీ ఉడుముల రామనారాయణరెడ్డి, పార్టీ యూత్ కన్వీనర్‌లు సైకం రమణారెడ్డి, చలమారెడ్డి ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తలు, అభిమానులు, నాయకులు తరలివెళ్లారు. ఈబీసీ నేస్తం రెండో విడతకు సంబంధించి మండలంలో 947 మందికి రూ.1.41 కోట్లు విడుదల చేయడంపై లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు. ఈబీసీ నేస్తం ప్రారంభోత్సవంలో అన్ని గ్రామాల వలంటీర్లు స్పందన సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు.

పొదిలి రూరల్: ఈబీసీ నేస్తం సభకు పొదిలి మండలం నుంచి పార్టీ శ్రేణులు భారీగా తరలివెళ్లారు. మండలంలోని 16 పంచాయతీలతోపాటు పొదిలి పట్టణంలోని 20 వార్డుల నుంచి మొత్తం 90 వాహనాల్లో సీఎం సభకు బయలుదేరారు. సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, కేవీ రమణారెడ్డి, దుగ్గెంపూడి శ్రీనివాసరెడ్డి, కల్లం సుబ్బారెడ్డి, జి.శ్రీనివాసులు, గుజ్జుల సంజీవరెడ్డి, గుజ్జుల రమణారెడ్డి, గొలమారి చెన్నారెడ్డి, జూపల్లి ఏడుకొండలు, అంబవరపు నారాయణరెడ్డి, వినోద్, సుభాస్ చంద్రబోస్‌రెడ్డి, కె.సుబ్బారావు, కోదండరామిరెడ్డి, ఫిరోజ్, కె.నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.


సీఎం వైఎస్ జగన్‌తో ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి కుటుంబ సభ్యులు

అభిమాన నాయకుడికి అపూర్వ స్వాగతం

- హెలీప్యాడ్ వద్ద సీఎం వైఎస్ జగన్‌కు పుష్పగుచ్ఛాలు అందజేసిన నేతలు

తర్లుపాడు: వైఎస్సార్ ఈబీసీ నేస్తం రెండో విడత ప్రారంభోత్సవానికి బుధవారం మార్కాపురం వచ్చిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ఇక్కడి జెడ్పీ బాలుర హైస్కూల్ ప్రాంగణంలో హెలీప్యాడ్ వద్ద ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డితో పాటు నాయకులు ఘన స్వాగతం పలికారు. పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే సోదరుడు కృష్ణమోహన్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి, మున్సిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాలమురళీకృష్ణ, పార్టీ రాష్ట్ర కార్యదర్శులు వెన్నా హనుమారెడ్డి, డాక్టర్ మీర్జా షంషేర్ అలీబేగ్, వైస్ చైర్మన్లు షేక్ ఇస్మాయిల్, అంజమ్మ శ్రీనివాసులు, మార్కెట్ యార్డ్ చైర్మన్ గొలమారి శ్రీనివాసరెడ్డి, తర్లుపాడు జెడ్పీటీసీ వెన్నా ఇందిర, గొలమారి సత్యనారాయణరెడ్డి, చెప్పల్లి కనకదుర్గ, ఎం.శ్రీనివాసులు, కొత్త కృష్ణ, దొడ్డా భాగ్యలక్ష్మి, డి.హర్షిత, దేవకరుణమ్మ, టి.రంగలక్ష్మమ్మ, సలీమ్, ప్రసాద్, చంద్రశేఖర్, కె.నగేష్, షేక్షావలి, రోజ్ లీడియా, చెన్నారెడ్డి, వనజాక్షి, లక్ష్మీచెన్నకేశవస్వామి దేవస్థానం చైర్మన్ పెనుగొండ కేశవరావు, డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి, పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శులు పత్తి రవిచంద్ర, బొగ్గరపు శేషగిరిరావు, పత్తి వెంగన్న, పార్టీ బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి పీఎల్‌పీ యాదవ్, కార్పొరేషన్ల డైరెక్టర్లు మేడా బద్రి, నల్లబొతుల కొండయ్య, సవ్వాన్ని వెంకమ్మ, బుశెట్టి నాగేశ్వరరావు, ఎం.పుష్పలత, కరీంబాషా, మయూరి ఖాశిం తదితరులు పాల్గొన్నారు.

తర్లుపాడు మండలానికి చెందిన ఎంపీపీ దంపతులు భూలక్ష్మిరామసుబ్బారెడ్డి, మండల అధ్యక్షుడు మురారి, జేసీఎస్ కన్వీనర్ రామాంజనేయరెడ్డి, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు పెద్ద మస్తాన్, పోతలపాడు సర్పంచ్ గాయం శ్రీనివాసరెడ్డి, నాయకులు భవనం చెన్నారెడ్డి, భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు. పొదిలి మండలం నుంచి కన్వీనర్ డి.శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి ఎస్.శ్రీనివాసరెడ్డి, జిల్లా కార్యదర్శి చెన్నారెడ్డి, పార్టీ నాయకులు సంజీవరెడ్డి, రమణారెడ్డి, జెడ్పీటీసీ మాజీ సభ్యులు సాయి రాజేశ్వరరావు, నరసింహారావు, కల్లం సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు. కొనకనమిట్ల మండలం నుంచి ఎంపీపీ మురళి, జెడ్పీటీసీ సభ్యుడు ఏడుకొండలు, మండల పార్టీ కన్వీనర్ శంకర్‌రెడ్డి, సొసైటీ చైర్మన్ కె.వెంకటేశ్వరరెడ్డి, మాజీ ఎంపీపీ రామానారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


వెన్నా హనుమారెడ్డి దంపతులు..


మున్సిపల్ చైర్మన్ బాలమురళీకృష్ణ..


మాజీ ఎమ్మెల్యే ఉడుముల..

రాష్ట్రాభివృద్ధే లక్ష్యం

- ఎమ్మెల్యే డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్


ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే డాక్టర్ మద్దిశెట్టి

కురిచేడు: రాష్ట్రాభివృద్ధే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముందుకు సాగుతున్నారని దర్శి ఎమ్మెల్యే డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్ పేర్కొన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఆయన బుధవారం మండలంలోని గంగదొనకొండలో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలు ఎలా అందుతున్నాయి, ఇంకా సమస్యలేమైనా ఉన్నాయా?అంటూ ప్రజలనడిగి తెలుసుకున్నారు. ప్రజలంతా ఇప్పటి వరకు ప్రభుత్వం నుంచి వచ్చిన పథకాల గురించి చెప్పి సంతోషం వ్యక్తం చేశారు. గతంలో ఏ ప్రభుత్వం కూడా సొంత గ్రామంలో సర్వీసులు అందించలేదని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఆర్థికంగా అభివృద్ధి చెందాలనేది ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహనరెడ్డి లక్ష్యమన్నారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించేందుకు ప్రజల వద్దకు అధికారులు, నాయకులను ముఖ్యమంత్రి పంపుతున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్ వివరించారు. వైఎస్సార్ సీపీ సాంస్కృతిక విభాగం జిల్లా కన్వీనర్ షేక్ సైదా, దర్శి ఏఎంసీ చైర్మన్ వైవీ సుబ్బయ్య, వైస్ చైర్మన్ కేసనపల్లి నాగేశ్వరరావు, మండల సచివాలయాల కన్వీనర్ మేరువ సుబ్బారెడ్డి, కురిచేడు ఎంపీటీసీలు కానాల శివారెడ్డి, బుల్లం వెంకట నర్సయ్య, కురిచేడు,పడమర గంగవరం సర్పంచ్‌లు కేసనపల్లి కృష్ణయ్య, కాసు భాస్కరరెడ్డి, నాయకులు మేరువ పిచ్చిరెడ్డి, గండి సంతారావు, జ్యోతి అంకాలయ్య, యర్రగుంట్ల రోశయ్య, వైవీ సుబ్బయ్య, కండె గంగయ్య, కర్నాటి వెంకటరెడ్డి, గోదల సుబ్బారెడ్డి, అందె సుబ్బారెడ్డి, వేమా వెంకటనారాయణ, వేమా శ్రీనివాసులు, వరికూటి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

కాండం తొలిచే పురుగును నివారించాలి

దర్శి: వరి పంటలో కాండం తొలిచే పురుగు ఎక్కువగా ఆశించి పంటను నష్టపరుస్తోందని దర్శి కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. బుధవారం శాస్త్రవేత్తలు ఎం.జాహ్నవి, ఆర్.కాశీ విశ్వనాథ్‌లు మండలంలోని తూర్పు వెంకటాపురంలోని వరి పంటను పరిశీలించారు. రైతులు ముందుగానే పురుగు ఉధృతిని గమనించి తగు జాగ్రత్తలు తీసుకొని ఉంటే కొంత వరకు పురుగు బారి నుంచి పంటను కాపాడుకోవచ్చని తెలిపారు. పొడి వాతావరణం, తక్కువ రాత్రి ఉష్ణోగ్రతలు, గాలిలో తేమ తక్కువగా ఉండి సూర్యరశ్మి రోజుకు 7 గంటల కంటే ఎక్కువసేపు ఉన్నప్పుడు ఉధృతి ఎక్కువగా ఉంటుందని చెప్పారు. తూర్పువెంకటాపురం రైతు భరోసా కేంద్రం వీఏఏ సుధాకర్, రైతులు పాల్గొన్నారు.